

# ఇంకా తెలవారలేదు

-ఎస్. కాశీ విశ్వనాథం

వూనిందిరా. నేకపోతే మనవేటో, మన జాతేటో, మన బతుకులేటో ఎరిగుండి కూడా కొడుకుని డాకటేరు సదువు సదివిస్తావా? ఎవుడి తలకు తగినట్టు ఆడు తలపాగా సుట్టాలి. ఈ కవుర్లు మాని ఒల్లక తొంగో'' అంటూ మంచం మీదనించి లేవబోయాడు. కాని, పోతన్న అతణ్ణి చెయ్యి పట్టుకుని ఆపుచేసి, "ఆ మంగలి ఎంకన్న కంటె తీసిపోనాన్రటా. ఆడు ఆడి కొడుక్కి పట్నం సదువు సెప్పించడం నేదా?'' అన్నాడు.

"ఒకులో మనకి సాటేన్రటా, ఎవులు రాత లెవులు సూశారు? ఎవులు బతుకులు ఆలు సూసుకోవాలి గాని'' అంటూ మళ్ళీ మంచంమీద చతికిలబడ్డాడు నర్సింహులు. ఈమాటు పోతన్న తపీ మని అందుకుని, ఆరిపోయిన చుట్టని చిరాగ్గా చీకట్లోకి విసిరేసి ఇలా అన్నాడు:

"అదే నేనూ అంటన్నాను. ఎవులి బతుకులు ఆలే నూసుకోవాల. మన బతుకుల్లో మరో రావుడో, దేవుడో వచ్చి దీప మెట్టడు కదా! మనం తెల్లబాబుల కింద బతికినా, కాంగిరేసోడి కింద బతికినా మన బతుకుల్లో మారుపేటుంది గనక, రేపు రాబోయే వోడు మన బతుకుల్ని బాగుచేస్తాడని అనుకోటానికి. వా

ముఖంలో కొన్ని క్షణాల క్రితం వరకు కనిపించిన సంకోచం, బిడియం ఇప్పు డతనిలో కనపడ్డం లేదు.

"నీ ఆలోచన మంచిదే కాని, దాని కెంత డబ్బవుతుందో తెలుసా? ముందు వాణ్ణి వెంకటపురంలో ఆరో క్లాసులో జాయి న్చెయ్యాలి. దానికే అవుతుంది, నీ తలకు మించిన ఖర్చు. ఆ తర్వాత బళ్ళో చెప్పిన చదువుని ఈ గుంటడు బుర్ర కెక్కించుకున్నా, లేకపోయినా ఆ తర్వాత కాలు కదిపితే ఖర్చు అవుతుంది. ఇప్పటికే మీ యమ్మ జబ్బులికి ఎక్కడ లేని డబ్బు జల గడిగేసేవు. మరిప్పు డీ కొత్త పని తలపెట్టావు. కొంచెం వెనకా ముందూ ఆలోచించుకో" అన్నాడు కరణం వెంకట్రామయ్య.

ఆయన చెప్పిన దానిలో వెటకారం గాని, మరొక వేళాకోళం గాని కనిపించ లేదు పోతన్నకి. అందుకే వినయంగా— "అందుకే అన్నిటికి మన పెదబాబు గోరినే నమ్ముకున్నాను" అన్నాడు. ఆ మాటకు జమీందారు కొంచెం కళవళ పడి, "అదేమిట్రోయ్, ఇది మాత్రం నా మీద రుద్దకు" అన్నారు కొంచెం కర్కశంగానే.

తను ఊరికే డబ్బు ఇమ్మంటు న్నట్టుగా నాయుడుగారు అర్థం చేసు కున్నారని గ్రహించాడు పోతన్న.

"నా ఇల్లు తవరి దగ్గి రే తనకా ఎట్టి, ముందో పాలి మూడొందలు అప్పుచ్చు కున్నాను. ఇప్పుడు తవరు మరో మూడొందలు ఇస్తే, మా యమ్మని గూడా ఎంకటాపురం తీసుకెళ్ళి పెద్ద డాట్టుకాడ మందిప్పిస్తాను" అన్నాడు చేతులు నలుముకుంటూ.

నాయుడుగారు ఆలోచనలో పడ్డారు.

అంతసేపూ గుడ్లప్పగించి చూస్తున్న గుడి పూజారి నీలకంఠం నోరు విప్పాడు. "అయితే, మీ పైడితల్లిని, నాయుడి గారి అబ్బాయితో పట్నం పంపనంటావు? అంతేనా?" అన్నాడు.

ఆ మాటకి మునసబు కొంచెం ముఖం చిట్లించి, "ఇంతసేపూ నిద్ర పోతున్నా వేటయ్యా, పంతులూ? వాడు తన కొడుకును చదివించుకుంటాను మొర్రో మని గోలపెడుతుంటే, మళ్ళీ మొదట్నించి అడుగుతున్నావు" అని, పోతన్న వైపు తిరిగి తన మాటల్ని కంటిన్యూ చేశాడు.

"ఒరే పోతన్నా, గతంలో తీసుకున్న డబ్బూ, ఇప్పుడు నీ కొడుకు చదువు కోసం తీసుకుంటున్న డబ్బూ— వీటి మీద వడ్డీ అంతా కలిపి తడిపి మోపె డవుతుంది. నీకు నీ రెక్కల కష్టమేతప్ప, సెంటు భూమి లేదు. నీ ఒంటి రెక్క కష్టమూ ఇంటిల్లపాది తినాలి. నాయుడి గారి అబ్బాయితో మీ పైడితల్లిని పంపడాని కింకా ఓ పది పదిహేను రోజుల వ్యవధి ఉంది. కొంచెం స్తిమి తంగా వెనకా ముందూ ఆలోచించు" అన్నాడు మునసబు.

ఆయన చెబుతున్న మాటల్లో హిత వుంది. కాని, పరుగెత్తి గమ్యం చేరుదా మనుకున్న వాడు, తనని వేగంగా పరు గెత్తమని ప్రోత్సహించే వాణ్ణే ఇష్టపడ తాడు గాని, పరుగెడితే పడిపోతావని హితవు చెప్పే వాణ్ణి ఇష్టపడడు. అందు చేతనే మునసబు మాటలు పోతన్నకు రుచించలేదు.

"అన్నీ ఆలోసించు కున్నాను, బాబూ. మంచికో సెడ్డకో నా బుర్ర అటు పరిగెడతంది, బాబూ. నా కూలి డబ్బుల్లో సగం ఈ అప్పు కింద ఇరగ్గొట్టుకోమని పెదబాబు గోరితో ముందుపాలే మనవి సేసుకున్నాను, బాబూ" అన్నాడు పోతన్న. నాయుడు గారు ఏం ఆలోచించుకున్నారో తెలియదుగాని, గుమాస్తా నాగ భూషణంతో మాత్రం— "ఆ విషయం చూడవోయ్" అని చెప్పి ఇంట్లోకి వెళ్ళి పోయారు. పోతన్న గుమాస్తా దగ్గిరికి వచ్చాడు. నాగభూషణం పోతన్న ఇంటి తనకా కాగితాలు తీసి, తదితర కార్య క్రమం ప్రారంభించాడు.

* * *

వారం రోజులు ఇంకా గడవలేదు.

ఎండలు మండిపోతున్నాయి. ఉదయం తొమ్మిది గంటలయినా కాకముందే, సూర్యుడు చండప్రచండంగా పెరిగి పోతున్నాడు. ఎండతోబాటు వేడిగాడ్పు వీస్తోంది. ఆ గాడ్పు తీవ్రతకి చిన్నా పెద్దా తల్లడిల్లి పోతున్నారు. బాగా అల్పంగా ఉంటున్న కొన్ని జీవులు ఆ వేడి గాడ్పుకు హరీ మన్నాయి గూడాను. అలాంటి రోజుల్లో ఓ రోజున పోతన్న నాయుడిగారి పొలంలో పనిచేస్తున్న సమ యంలో, ఎక్కణ్ణించో పెద్ద కేక వినబడితే దబ్బున తల ఎత్తి చూశాడు. తల ఎత్తి చూసేసరికి ఆయాసంతో రొప్పుడూ వెంకటస్వామి కనిపించాడు. అంతేగాక— "ఒరే, పోతన్నా, మీ వాస అంటుకున్నాద్రో" అంటూ కేకలు పెట్టాడు. ఆ కేకలు విన్న తర్వాత పోతన్న ఎలా పరుగెత్తుకొచ్చాడో తెలి యదు గాని, రెండు నిమిషాలు గడవక ముందే ఇంటి ముందు నిలిచాడు. కాని, ఎంత వేగంగా పరుగెత్తుకొచ్చినా ప్రయో జనం లేకపోయింది. ఆకాశం ఎత్తున ఎగుస్తున్న మంటల్లో ఆసరికే ఆ ఇల్లు దగ్ధమయి పోయింది. ఆ ఇంటితోపాటు ఆ ఇంటి వరసలోనే ఉన్న మరో ఏడెని మిది ఇళ్ళు నమూలంగా నాశనమయి పోయాయి.




ఇల్లంటుకునే సమయానికి అంకప్ప కూడా ఇంట్లో లేదు. కుండ పట్టుకుని ఏటికి బయలుదేరింది. ఇంట్లో ఉన్న దల్లా మంచంమీదనించి కదల్లేని ముసలి తల్లి, పోతన్న కొడుకు పైడితల్లి మాత్రమే! పైడితల్లి ఆ ఇంట్లోంచి తప్పించుకు బయటపడగలిగాడే తప్ప, ఆ ఇంటిని గాని, ఆ ముసలమ్మనుగాని, మరో వస్తువును గాని కాపాడలేక పోయాడు. అంకప్ప ఏటినించి పరు గెత్తు కొచ్చేసరికి, ఉద్ధృతంగా పైకి రేగుతున్న మంటలు తప్ప, ఓ పావు గంట క్రితం వరకు ఉండిన తమ పాకమాత్రం కనిపించలేదు. ఇంట్లో ఉన్న సామానులు ఒక ఎత్తు, మంచం మీద రోగం తీసుకుంటున్న తన ముసలి అత్త ఒక ఎత్తు! ఏం చేయాలో బోధపడక, ఏ దిక్కూ తోచక మతి పోయిందానిలా అరుస్తూ కాలుగాలిన పిల్లిలాగా నిలు చున్న చోట నిలుచోక అటూ ఇటూ తిరుగుతుండగా పోతన్న పరుగెత్తు కొచ్చాడు. వెంట నర్సింహులు వచ్చాడు. వారు వచ్చేసరికి ఎవరి ఇళ్ళు వాళ్ళు ఆర్పుకోవడంలో ఆ వీథి ప్రజలంతా నిమగ్నులై ఉన్నారు. పిల్లల ఏడుపులు, పెద్దల కేకలు, మంటలు చూస్తున్న వారి మాటలు ... గోల గోలగా ఉంది. కొంత సేపటికి మంటలు వాటంతట అవే శాంతించాయి. అంతేగాని, అవి శాంతించ డానికి ఆ ప్రజలు చేసిన ప్రయత్నం ఏ విధంగానూ ఫలించలేదు. ఎందుచేత నంటే, ఆ వాసకి దగ్గర్లో నూతులు లేవు. ఉన్నదల్లా ఏరు ఒక్కటే! అదిగూడా ఓ ఫర్లాంగు దూరంలో ఉంది. కాల కుండా ఇళ్ళు ఉన్నవారు కాలుతున్న ఇళ్ళ మంటలు తమ ఇళ్ళను చుట్టబెట్ట కుండా ఉండేందుకు, తమ ఇళ్ళలో ఉన్న కుండల్లోని నీటిని వారి వారి ఇళ్ళ మీద కుమ్మరించుకుని జాగ్రత్తపడ్డారే తప్ప, కాలుతున్న ఇంటి మీద ఒక్క చుక్క నీరయినా కుమ్మరించలేదు.

క్రమంగా మంటలు తగ్గాయి. మరీ నెమ్మదిగా గోల కూడా తగ్గుముఖం పట్టింది.

"అస లెలాగ అంటుకున్నాయి?" ఎవరో ఎవర్నో ప్రశ్నించారు.

ఎనిమిదొందలు అప్పు ఎవరైనా ఇస్తారా? పైగా, నవ్వుతారు. ఇంతకీ అప్పు తీర్మానం ఎలా నిర్ణయించావు?'' అన్నాడు చేతిలోని పుస్తకాలు తిరగ వేస్తూ.

ఈ మాటలు నాయుడుగారు గుమాస్తాచేత అడిగించారో, లేకపోతే నాగభూషణమే నాయుడిగారి తరఫున అడుగుతున్నాడో అర్థమవలేదు పోతన్నకి. అత నేదో మాట్లాడేలోగా నర్సింహులు కొంచెం ముందుకొచ్చి అన్నాడు: ''పోతన్న కిచ్చే కూలిలో ఇంతవరకు సగం చొప్పున ఇరగ్గొట్టు కొన్నారు కదా, పైడితల్లికి పట్నంలో ఇచ్చే జీతంలో కూడా సగం చొప్పున-అంటే నెలకి పది చొప్పున-ఇరగొట్టుకొండి.''

''అవును, ఇదీ బాగుంది'' అన్నాడు మునసబు. కాని గుమాస్తామాత్రం అసంతృప్తిగా తల ఊపి, ''ఏం బాగుందండీ, ఇలా గయితే మునుపు తీసుకున్న ఆరొందలు చెల్లుబడయ్యేసరికి కనీసం నాలుగేళ్లు పడుతుంది. మరిప్పుడు తీసుకుంటున్న రెండొందల మాటేమిటి? ఆపైన వీటిమీద వడ్డీ మాటేమిటి'' అన్నాడు.

''అవును, అదీ నిజమే. కొంచెం ఆలోచించాలి'' అన్నాడు నీలకంఠం. ఈ మాటల మధ్యలో నాయుడుగారు ఎప్పుడు ఇంట్లోకి వెళ్లిపోయారో తెలియ లేదు. ఓ అయిదు నిమిషాలపాటు ఎవరూ ఏం మాట్లాడలేకపోయారు. వాళ్లమధ్య ఆడుకుంటున్న నిశ్శబ్దాన్ని తరిమివేస్తూ చివరికి నాగభూషణమే అందరివంకా సాభిప్రాయంగా చూసి ఇలా అన్నాడు: ''ఇందుకు ఓ ఉపాయ ముంది. ఇది నాకు తట్టిన ఆలోచన కాదు. నాయుడుగారే పోతన్న పరిస్థితి మీద జాలిదలిచి ఈ పరిష్కారం సూచించారు. పెద్దమ్మగారు ఇంట్లోని పనులు చేసుకో లేక సతమత మవుతున్నారు. ఆపైన ఆమె వట్టి మనిషి కాదు. అదీగాక ఇంతకు ముందు పనిచేసిన నారాయణమ్మ పని మానేసి కొడుకు దగ్గిరికి పట్నం వెళ్లిపోయింది. ఈ పరిస్థితుల్లో నాయుడుగారు తన ఇంట్లో ఓ పని మనిషిని పెట్టుకోవాలనుకున్నారు. పోతన్న తన భార్య అంకప్పని అయ్యగా రింట్లో పనిమనిషిగా కుదిరిస్తే ఆవిడికి ఇచ్చే నెల జీతంలో కొంత చొప్పున మినహాయిస్తూ ఉంటే ఇటు అప్పు వేగిరం తీరినట్టవుతుంది, అటు పోతన్నకి వేణ్ణీళ్లకి చన్నీళ్ల సాయంగా ఉంటుంది. ఈ సదుపాయం నాయుడుగారే సూచిం చారు.''

ఈ మాటలు మాటలుగా కాక, తూటాలుగా మారి తన హృదయం లోకి చొచ్చుకుపోయినట్టుగా బాధ పడ్డాడు పోతన్న.

''అవును. ఈ పరిష్కారం బాగానే ఉంది. అటు కొడుకు సంపాదనలో సగం, ఇటు పెళ్లాం జీతంలో సగం బాకీ కింద మినహాయిస్తే రెండేళ్లకే బాకీ తీరిపో వచ్చు'' అన్నారు కరణం గారు.

పోతన్న శ్వాసకూడా తీయటం మరిచి పోయి, ప్రాణం లేని బొమ్మలా నిలబడి పోయాడు. నాగభూషణం వినిపించిన నాయుడు గారి పరిష్కారానికి పోతన్న అవుననిగాని, కాదనిగాని అనలేక పోయాడు.

* * *

రెండు రోజుల తరవాత తెల్లవారు ఝామున మూడు నాలుగు గంటల మధ్య ఆ ఊరు స్టేషన్లో రైలు బండి వచ్చి ఆగింది. బండి ఆగగానే నాయుడు గారు, వెంట వారి కుమారరత్నం ఫస్టు క్లాసు వైపు నడిచారు. వారి వెంట పోతన్న, అంకప్ప, వారి కొడుకు పైడి తల్లి గూడా అటే నడిచారు. ముందు నాయుడు గారి కొడుకు ఫస్టుక్లాసు పెట్టెలోకి ఎక్కాడు. వెంటనే చేతిలో చిన్న సంచీ పట్టుకుని పైడితల్లి గూడా పెట్టె ఎక్కబోతుంటే, నాయుడుగారు కోపంతో వాణ్ణి ఎడంచేత్తో కిందికి లాగి, ''నువ్వూ ఈ పెట్టెలోకి ఎక్కుతా వట్రా, ఫూల్! ఒరే, నీ డాక్టర్ కొడుకుని తీసుకుని ఆ చివర మూడవ తరగతి పెట్టె లుంటాయి, కాస్త ఖాళీగా ఉన్నది చూసి అందులో ఎక్కించు'' అంటూ తను ఫస్టుక్లాసు పెట్టె ఎక్కారు. తన కొడుకుని అలా గొంగళిపురుగును విదిలించి పారేసినట్టు పారేసినందుకు పోతన్నకి పీకలవరకు కోపం వచ్చింది. కాని అప్పటికే గార్డు విజిల్ వేశాడు. అక్కడ ఓ నిమిషం కంటే ఎక్కువ సేపు బండి ఆగదు. గబగబా వెనక్కి పరుగెత్తి, కాస్త ఖాళీగా ఉన్న థర్డు క్లాసు పెట్టెలో కొడుకుని ఎక్కించాడు. బెంగగా, బాధగా ముఖం పెట్టిన కొడుకుని చూస్తూ అంకప్ప — ''ఒరే, నాయనా, అక్కడ అయిందానికి, కాందా నికి అల్లరి సెయ్యకుండా, ఆలకి కోపం తెప్పించకుండా, సినబాబు గా రేటి సెప్పు తారో అదే సెయ్యాల. తెల్సిందా?'' అంది. ఆమె గొంతులో బాధ గూడు కట్టుకు పోవడంచేత, మాటలు బరు వుగా వచ్చాయి. పైడితల్లి కళ్లలో నీళ్ళ సుళ్ళు తిరిగాయి. కొడుకువైపు గాక ఫస్టుక్లాసు కంపార్టుమెంటు వైపే చూస్తూ ఏదో ఆలోచిస్తున్న పోతన్నని చూసి అంకప్పకు కోపం వచ్చింది. ''అలా బెల్లం కొట్టి రాయిలాగ ఒల్లక నిలబడకపోతే, బొట్టుడికి ఏటయినా సెప్పకూడదా? ఆడు అసలే నీ మీద బెగిలిపోతాడు'' అంది. పోతన్న కేం చెప్పాలో తెలియలేదు. ''మీ యమ్మ సెప్పినట్టే నడుసుకోరా'' అని మాత్రం అనగలిగాడు.

బండి కదిలింది. ముందుకి సాగింది. బండి చీకటిని చీల్చుకుంటూ కంటికి కనిపించిన వరకు చూశాక, పోతన్న బద్ధకంగా ఒళ్లు విరుచుకుని చిన్న వెర్రి నవ్వు నవ్వాడు. అత నలా ఎందుకు నవ్వాడో అంకప్పకి బోధపడలేదు. ''ఏ టా ఎర్రి నవ్వు?'' అంది. ''అదికాదే, నా కొడుకు నాలాగ కూలి బతుకు బత గ్గూడదని, సదివించాలని, అప్పులు సేశాను. ఆ అప్పులు తీర్సడానికి ఆణ్ణి పట్నం పంపుతున్నాను కూలి పనికి. నిన్ను గూడా పనిమనిసిగా మార్సేసి నాను. పద, ఇయ్యాలనించి నువ్వూ జెమీందారు గోరింట్లో పని కెల్లాలగదా'' అంటూ గబగబ ముందుకు నడవ బోయాడు. ''ఆగు, ఏ టా తొందర? ఇంకా తెల్లారనేదులే'' అంది అంకప్ప. అప్పుడు పోతన్న తనచుట్టూ ఉన్న చీకటిని బాగా పరిశీలించి చూశాడు. తను, అంకప్ప గూడా చీకట్లోనే ఉన్న ట్టుగా తెలుసుకుని, ''అవును, ఇంకా తెల్లారనేదు'' అంటూ పిచ్చిగా ఓ నవ్వు నవ్వాడు. ఈ నవ్వుకి అర్థం ఏమిటో పోతన్నకి, చుట్టూ ఉన్న చీకటికి మాత్రమే తెలుసు తప్పు అంకప్పకి తెలియలేదు. ★

## రేకులు – రేఖలు

చిత్రం— కొరసాల సీతారామస్వామి ( తాటిపాక )

